
keratam.in
www.digital.keratam.in
# కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం, 17 నవంబర్ 2022
పేజీలు : 08




## కబ్జాదారులపై
# చర్యలు తీసుకోవాలి
### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు

**వైరా, కెరటం న్యూస్**

వైరా మున్సిపాలిటీలో అక్రమ రిజిస్ట్రేషన్ల దందా కొనసాగుతుందని, సోమవారం గ్రామపంచాయతీ ఇఓ సర్టిఫై చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి లక్షల రూపాయల అవినీతి చేస్తూ ప్రైవేటు, ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములను కూడా తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో ఆక్రమణకు గురైన స్థలాలను వెలికి తీయాలని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కబ్జాదారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్లకు మున్సిపాలిటీ ధ్రువీకరణ చేయాలని రాతపూర్వక వినతి పత్రం ఇచ్చిన అధికారులు పట్టించుకోలేదని, మున్సిపాలిటీ ఆధీనంలో ఉండాల్సిన ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు తప్పుడు పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని విమర్శించారు. సోమవారం గ్రామపంచాయతీలో 2017లో రెండు కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు స్పెషల్ ఆఫీసర్లు, ఆడిట్ కమిటీ నిర్ధారణ చేసినా నేటి వరకు అవినీతి చేసిన అధికారుల మీద చర్యలు తీసుకోలేదని, అప్పటి అధికారులు ఇచ్చిన తప్పుడు పత్రాలతో ఇప్పుడు రిజిస్ట్రేషన్ల ఎలా చేస్తారని ప్రశ్నించారు. వైరా మున్సిపాలిటీలో 3400 తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని, వాటి రికార్డులు మున్సిపాలిటీ అధికారుల దగ్గర లేవని కమీషనర్ చెప్పారని అన్నారు. వైరా మున్సిపాలిటీలో జరుగుతున్న లక్షల రూపాయల అవినీతికి సూత్రధారులు, పాత్రధారులు ఎవరో, లక్షల రూపాయలు అవినీతి సొమ్ముని ఎవరెవరు పంచుకుంటున్నారో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ వైరా మున్సిపాలిటీలో జరుగుతున్న అవకతవకల మీద దృష్టి పెట్టాలని, తప్పుడు పత్రాలు సృష్టించిన వారి మీద క్రిమినల్ కేసులు పెట్టాలని, తప్పుడు పద్ధతిలో చేసిన రిజిస్ట్రేషన్ల రద్దు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను, గ్రామ కంఠం భూములను కాపాడాలి డిమాండ్ చేశారు అధికారులు స్పందించకపోతే ఆందోళన నిరవధికంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, ఇమ్మడి సుదీర్, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతి రావు, బాజోజు రమణ సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, పల్లెబోయిన కృష్ణా, కామినేని రవి, పుచ్చకాయల రామయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహాచారి, చిత్తారు మురళి, తోట కృష్ణవేణి, రాచబంటి విజయ, ఓర్సు సీతారాములు, చావా కళావతి, తాటి కృష్ణకుమారి,కృష్ణా పాల్గొన్నారు.

## ప్రమాదంలో
# పత్రికా స్వేచ్ఛ




**ఖమ్మం, కెరటం న్యూస్**

పత్రికా స్వేచ్ఛ దేశవ్యాప్తంగా ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటుందని టీయూడబ్ల్యూజే( ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాంనారాయణ అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారిన పరిస్థితిలో పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వృత్తి పెనుసవాళ్లను ఎదుర్కొంటుందన్నారు దేశంలో సుమారు 45 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారని పేర్కొన్నారు అదేవిధంగా రెండు వేలకు పైగా జర్నలిస్టులు జైళ్లకు వెళ్లారని ఆయన పేర్కొన్నారు. సరైన జీతాలు లేవు ,ఉద్యోగ భద్రత లేదు మరోవైపు దాడులు ఇలా అనేక సమస్యల వలయంలో నేడు జర్నలిస్టు వృత్తి కత్తి మీద స్వాముల కొనసాగు తుందన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది జర్నలిస్టు వృత్తిలో ఉన్నారని ఆయన తెలిపారు దేశంలో నాన్ బేయిలబుల్ కేసులను జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఇన్ని ఉడుదుడుకుల మధ్య కూడా జర్నలిస్టులు తమ వృత్తిని కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు భవాని సింగ్, కట్ట కోల చిన్న నరసయ్య, రిటైర్ జర్నలిస్టు టీచర్ పుల్లయ్యను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, ఉషోదయం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, నాయకులు దూరదర్శన్ రమేష్, నామా పురుషోత్తం, మేడి రమేష్, జనార్ధన చారి రాయల బసవేశ్వర రావు గోపాలరావు డాక్టర్ రాంబాబు వేణుగోపాలరావు నారాయణ రావు అన్నం చిన్ని రామారావు, మణికుమార్ రాంబాబు మనం శ్రీనివాస్ ఆలస్యం అప్పారావు జకీర్ సుధాకర్ సంపత్ కమటం శ్రీనివాస్, మధులత తదితరులు ప్రసంగిం చారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు

## ఈనెల 20న
# గౌడ సంఘం వనసమారాధన



**ఖమ్మం, కెరటం న్యూస్**

కార్తీక మాసం సందర్భంగా ఈనెల 20వ తారీకు ఆదివారం గొల్లగూడెం రోడ్ బృందావన కాలనీ ప్రక్కన గల పాదిల వారి మామిడి తోట లో గౌడ సంఘం వనభోజనాలు నిర్వహి స్తున్నారని, ఉదయం నుండి పలు సంస్కృత కార్యక్రమాలు ఉంటాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్ (రాష్ట్ర ఆబ్కారీ, క్రీడల మరియు సాంస్కృతిక శాఖ మంత్రి) మరియు పువ్వాడ అజయ్ కుమార్ (రాష్ట్ర రవాణా శాఖ మంత్రి) పాల్గొంటారని తెలిపారు. కావున గౌడ కులస్తులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నరసయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు బోడపట్ల వెంకన్న గౌడ్, గౌరవ సలహాదారులు ఉడుగు శ్రీనివాసరావు, వడ్డెబోయిన నరసింహారావు (గౌరవ సలహా దారులు), జిల్లా కోశాధికారి బొలిగాని శ్రీనివాసరావు, పాపన్న గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, సుడా డైరెక్టర్ కోసూరి రమేష్ గౌడ్ మరియు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు మార్కం లింగయ్య గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనసమారాధనపై
# టీఎన్జీఓస్ ముమ్మర ప్రచారం



**ఖమ్మం, కెరటం న్యూస్**

టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హాసన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఆదివారం జరగబోవు టీఎన్జీవోస్ కార్తీక వన భోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, పిడి. డీఆర్డీఏ, ఆర్అండ్బీ ఈ ఈ, ఎస్ఈ, డీఏఓ, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్, ఆర్ఎమ్ఓ, సివిల్ సప్లై ఆఫీస్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సీపీఓ, అసిస్టెంట్ కమిషనర్ మున్సిపాలిటీ, తహశీల్దార్ కొనిజర్ల, తహశీల్దార్ వైరా,టీజీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఖాజామియా, కస్తాల సత్యనారాయణ, వారి కార్యవర్గ సభ్యులను ఆహ్వానించడం జరిగింది. మరియు ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న ప్రభుత్వ అధికా రులను, అన్ని కార్యా లయాల ఉద్యోగు లందరినీ ఆహ్వా నించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె అఫ్జల్ హసన్, కార్యదర్శి ఆర్వీఎస్ సాగర్, రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా కోశాధికారి భాగం పవన్, జిల్లా ఉపాధ్యక్షుడు దారావత్ భాస్కర్, ఉపాధ్యక్షుడు రవి, ఖమ్మం నగర అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, వైరా యూనిట్ కార్యదర్శి స్వప్న, జ్యోతి మల్లీశ్వరి, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు పిరంగి శ్రీను, కార్యదర్శి హబీబ్, కరణ్ సింగ్, పురుషోత్తం రెడ్డి, కల్లూరు యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్, బుద్ధ రామకృష్ణ, రూరల్ యూనిట్ కార్యదర్శి వెంకటరెడ్డి డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హకీమ్, మైనార్టీ ఉద్యోగుల అధ్యక్షులు రజబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# పవిత్రమైన వృత్తి జర్నలిజం

- సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతా
- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- జర్నలిస్టులూ కార్మికులే
- నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్
- ఎస్వీకేలో హెచ్‌యూజే ఆరో మహాసభలు




హైదరాబాద్,నవంబర్16(కెరటం న్యూస్)

జర్నలిజం వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో బుధవారం హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఆరో మహాసభలు జరిగిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. వృత్తి గౌరవాన్ని ఇమిడమింపజేసే విధంగా జర్నలిస్టులు వ్యవహరించాలన్నారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం తమ కలాన్ని, గలాన్ని వినియోగిస్తున్నారని కొనియాడారు. వృత్తిలో అనేక సమస్యలు, సాదక బాధకాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు. అన్నివర్గాల అభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయం అన్నారు.




జర్నలిస్టులు ఐక్యంగా ఉండటం సంతోషకరం అన్నా రు. తెలంగాణ ఉద్య మంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాంనగర్ చౌరస్తాలో దీక్షలు చేపట్టినట్టు గుర్తు చేశారు. జర్నలిస్టుల అభ్యు న్నతికి, హెచ్యూజే సంఘం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని హామీనిచ్చారు. ముషీరా బాద్ నియోజకవర్గం పరిధిలో 64 జర్నలిస్టులకు ఇండ్లు ఇచ్చినట్టు గుర్తు చేశారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. మరో అధితి నవతెలంగాణ ఎడిటర్ ఆర్ సుధాభాస్కర్ మాట్లాడుతూ జర్నలిస్టులు కూడా కార్మికులే అన్నారు. ఈ యూనియన్ ట్రేడ్ యూనియన్ కింద రిజిస్టర్ అయిన సంఘం అని పేర్కొ న్నారు. జర్నలిస్టులు, జర్న లిస్టు సంఘాలు సామాజిక స్పృహతో పని చేయాలన్నారు. జర్నలి జానికి చాలా పవర్ ఉందన్నారు. సంఘాలు పాలసీ ఇష్యూస్తో ఆలోచించాలన్నారు. ఈ రోజుల్లో యాజమాన్యానికి నొప్పి కలగకుండా రాసే వారు మంచి జర్నలిస్టులుగా చలామణి అవుతున్నారని తెలిపారు. ముఖేష్ అంబానీకి దాదాపు 70 ఛానెల్స్ ఉన్నాయనీ, ఇవన్నీ ప్రభుత్వాలకు అనుకూలంగా పని చేస్తున్నాయని తెలిపారు.

ఈ మధ్య కాలంలో అదానీ కూడా మీడియా రంగంలో ప్రవేశించారని చెప్పారు. మీడియా కొద్దిమంది కార్పొరేట్ల చేతిలోకి వెళ్లిందన్నారు. జనం సమస్యలు, బాధలను చూపించకూడదు అని కొన్ని మీడియా సంస్థలు అనుకుంటున్నాయనీ, ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రజల బాధలు, సమస్యలను వెలికితీయడానికి జర్నలిస్టులు ముందుకు అడుగేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మీడియాపై తీవ్ర దాడి జరుగుతుందన్నారు. జర్నలిస్టులు జనం సమస్యలను వెలికితీసి చూపించాలన్నారు. ఉద్యమం చిన్నదైనా ఆ వార్తను హైలెట్ చేయాలన్నారు. నేడు దేశంలో పత్రికలు, వాటి పాత్ర ప్రమాదంలో ఉందన్నారు. జర్నలిస్టు యూనియన్లు వారి సమస్యలతోపాటు రోజు వారి సమస్యలపై కూడా దృష్టి సారించాలన్నారు. మీడియా రంగంలో చాలా ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. సమస్య చిన్నదైనా సరే మొదటి పేజీలో ప్రాధాన్యత ఇచ్చే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హక్కుల సాధనతోపాటు ఇతర విషయాలపై పోరాడాలన్నారు. పత్రికా స్వేచ్ఛలో మన దేశం 157 వ స్థానానికి దిగజారిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, ఐఎఫ్‌డబ్ల్యూజే సెక్రెటరీ ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్? కార్యదర్శులు నర్సింగ రావు, పిల్లి రాంచందర్, సలీమ, హెచ్ యూజే నాయకులు చంద్రశేఖర్, నిరంజన్, రాజశేఖర్, నవీన్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ వ్యాప్తంగా వందల సంఖ్యలో జర్నలిస్టులు ఈ మహాసభలకు హాజరయ్యారు

## 38 మందితో హెచ్ఐయూజే నూతన కమిటీ ..

ఈ మహాసభలో హెచ్ఐయూజే నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా బి.అరుణ్ కుమార్ (వెలుగు), కార్యదర్శిగా బొల్లె జగదీశ్వర్ (నవతెలంగాణ), కోశాధికారిగా రాజశేఖర్(ప్రజాశక్తి), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.నాగవాణి (వార్త), ఉపాధ్యక్షులుగా గండ్ర నవీన్ (వెలుగు), ఎం.రమేశ్ (ఆంధ్రప్రభ), బి.దామోదర్(ఆంధ్రజ్యోతి), జి రేణయ్య (నవతెలంగాణ), రవితేజ(నినాదం), సీహెచ్. మధుకర్(ప్రజాశక్తి), వి.కిష్టయ్య (నమస్తే తెలంగాణ), పి.సర్వేశ్వర్రావు, బి.కాలేబ్, వీరేష్ (సాక్షి), ఎస్.రమేశ్ బాబు, వి.సాగర్లు ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పి.బాల కృష్ణ, తలారి శ్రీనివాస్‌రావు, వి.కిరణ్ కుమార్, ఎస్.మాధవరెడ్డి, కే.నరసింహా, ఎ.ప్రశాంత్, పి. లక్ష్మణ్‌రావు, జీవన్ రెడ్డి, జి.శేఖర్ ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా టి.బ్రహ్మయ్య, ఎస్.ప్రవీణ్ కుమార్, టి.రాజేశకుమార్, ఎం.జహంగీర్, పీఎస్.ప్రతాప్, కె.వెంకటస్వామి, శ్రీధర్, మురహరి, డీఎస్. సుభాష్ కృష్ణ, కె. లలిత , మహ్మద్ నిస్సార్, ముత్యాలు, హంసరాజు ఎన్నికయ్యారు.









# తప్పుడు పత్రాలతో చేసిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు**

**వైరా, కెరటం న్యూస్**

తప్పుడు పత్రాలతో చేసిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని, తప్పుడు పత్రాలు ఇచ్చిన అధికారుల పైన, తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చెసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామానికి చెందిన ఇసనపల్లి వేంకటేశ్వర్లు, నాగమణి దంపతుల స్థలాన్ని ఆక్రమించి తప్పుడు పద్ధతిలో చేయించుకున్న రిజిస్ట్రేషన్ రద్దు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చెసి చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా సబ్ రిజిస్ట్రార్ రాంకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొంతు



రాంబాబు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో 3400 తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించారని, వాటి ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు భూములను కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ అధికారులు ఫీల్డ్ విజిటింగ్ చేయాలని, ప్రస్తుత మున్సిపాలిటీ అధికారులు ధృవీకరించిన పత్రాలను మాత్రమే అనుమతించాలని సూచించారు. తప్పుడు దృవపత్రాలతో చేసిన ఇసనపల్లి వెంకటేశ్వర్లు, నాగమణి స్థలానికి చేసిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, ఇమ్మడి సుదీర్, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతి రావు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తం, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహనరావు, పల్లెబోయిన కృష్ణా, కామినేని రవి, పుచ్చకాయల రామయ్య, తోట కృష్ణవేణి, ఇసనపల్లి వెంకటేశ్వర్లు, ఇసనపల్లి నాగమణి, రాచబంటి విజయ, ఓర్పు సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ సర్జరీలకు అభయహస్తం

# శ్రీ అభయ హాస్పిటల్స్

**ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో తొలిసారిగా స్టాప్లర్ ద్వారా సర్జరీలు**

- వెరికోజ్ వెయిన్స్‌కు వెరీబెస్ట్ ట్రీట్‌మెంట్
- జనరల్, ఎండోస్కోపిక్, లేజర్ సర్జరీల్లో అగ్రస్థానం
- నొప్పిలేని సర్జరీలు, 24గంటల్లో పేషెంట్ రికవరీ
- ప్రముఖ లేజర్, ఎండోస్కోపీ సర్జన్ డా. మహబూబ్ బాషా


**వెరికోజ్ వెయిన్స్‌తో నరకం చూస్తున్నారా..? కాళ్లల్లో సిరలు(నరాలు) ఉబ్బి మెలికలు తిరిగి పుండ్లు పడ్డాయా..? కాళ్ల వాపులతో నల్లబడిపోయి కాలాన్ని భారంగా భరిస్తున్నారా..? లాప్రోస్కోపీ సర్జరీల్లో అధునాతన వైద్య సేవలతో పాటు, ఎండో స్కోపీ, జనరల్ సర్జరీలు, గ్యాస్ట్రో సర్జరీలు, క్యాన్సర్ సర్జరీలకోసం హైదరాబాద్‌కు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదిక.. ఎందుకంటే అన్ని రకాల సర్జరీల్లో అత్యాధు నిక వైద్య సౌకర్యాలతో తులతూగుతూ లేజర్, ఎండో స్కోపిక్, స్టాప్లర్ పద్ధతుల్లో ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో తొలిసారిగా నొప్పి లేని సర్జరీలకు కేరాఫ్‌గా నిలుస్తోంది శ్రీ అభయ హాస్పిటల్స్. ప్రముఖ సర్జన్ డా.ఎస్‌కే మహబూబ్ బాషా అన్ని రకాల సర్జరీల్లో ఎలాంటి నొప్పి, రిస్క్‌లేని ఆపరేషన్లు నిర్వహిస్తూ ఔరా అనిపిస్తున్నారు. వైద్యునిగా తన శిక్షణ సమ యంలోనే వందలాది సర్జరీలు సక్సెస్‌గా పూర్తిచేసి అనేక మంది వైద్య ప్రముఖుల ప్రశంసలు అందు కుని, ప్రస్తుతం శ్రీ అభయ హాస్పిటల్స్‌లో తన సేవలు అందిస్తున్న డా. మహబూబ్ బాషాతో కెరటం న్యూస్ అందిస్తోన్న ప్రత్యేక ఇంటర్వ్యూ విశేషాలు...**

వనం నాగయ్య, కెరటం న్యూస్



**అడ్వాన్స్ సర్జరీలకు అభయహస్తం 'శ్రీ అభయ హాస్పిటల్స్'**

ఖమ్మం వైరారోడ్‌లోని శ్రీ అభయ హాస్పిటల్స్‌లో వివిధ రకాల సర్జరీల్లో అధునాతన పద్ధతులు పాటిస్తూ కేవలం 24గంటల్లోనే పేషెంట్ రికవరీ అయ్యేలా సర్జరీల్లో అగ్రస్థానంలో కొనసాగుతోందని డా. ఎస్‌కే మహబూబ్ బాషా తెలిపారు. ప్రధానంగా లేజర్ ట్రీట్‌మెంట్, సర్జరీలు, లాప్రోస్కోపిక్ సర్జరీలు, తదితర వైద్య సేవలు శ్రీ అభయ హాస్పిటల్స్‌లో నిత్యం 24గంటల పాటు అందుబాటులో ఉన్నాయని డా.మహబూబ్ బాషా తెలిపారు. వివిధ సర్జరీల్లో ప్రతిభా శీలిగా పేరున్న డా.బాషా బరువుతగ్గడానికి చేసే అరుదైన వైద్యం బేరియాట్రిక్ సర్జరీలోనూ అద్భుతమైన ప్రతిభ కలిగి ఉన్నారు. కొన్ని సందర్భాల్లో కాళ్లు తొలగించాల్సి వచ్చిన సందర్భంలో, గర్భ సంచి, క్యాన్సర్ గడ్డలు, రొమ్ము గడ్డలు, ఇలా అనేక రకాల సర్జరీల్లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. అనతి కాలంలోనే తన వైద్య పరిచర్యతో అనేక మందికి అరుదైన వైద్యం అందించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అడ్వాన్స్ సర్జరీలకు అభయహస్తం అందిస్తూ శ్రీ అభయ హాస్పిటల్స్ ముందడుగు వేస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే తన కంటూ ప్రత్యేకతను చాటుకుంటోంది.





**ఖమ్మం వైద్యరంగంలో తొలిసారిగా స్టాప్లర్ పద్ధతిలో పైల్స్ సర్జరీలు ఇక్కడే..**

ఇప్పటి వరకూ హైదరాబాద్‌కే పరిమితమైన స్టాప్లర్ పద్ధతిలో పైల్స్, ఫిస్టులా, ఫిషర్స్ తదితర ఆపరేషన్లు ఇప్పుడు ఖమ్మంలోని శ్రీ అభయ హాస్పిటల్స్‌లో అందు బాటులో ఉన్నాయని డా. మహబూబ్ బాషా తెలిపారు. స్టాప్లర్ పద్ధతిలో సర్జరీలు చెయ్యడం ఖమ్మం జిల్లా వైద్య రంగం చరిత్రలో మొట్టమొదటి సారి తమ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని, ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. దీంతో పాటు ప్లాస్టిక్ సర్జరీలు, ముఖంపై స్కార్స్, థైరాయిడ్, రొమ్ము, క్యాన్సర్ గడ్డలకు హై అడ్వాన్స్‌డ్ సర్జరీల్లో తమకు ఎదురే లేదని శ్రీ అభయ నిరూపిస్తోందని డా. మహబూబ్ బాషా తెలిపారు.



**సర్జరీలకు సరైన వేదిక శ్రీఅభయ హాస్పిటల్స్..**

కాళ్లల్లో నరాలు ఉబ్బి పోయి, నల్లగా మారిపోయి, పుండ్లు పడినా, వెరికోజ్ వెయిన్స్‌తో ఇబ్బందులు పడుతున్న వారికి జంట నగరాలకే పరిమితమైన లేజర్ ట్రీట్‌మెంట్, సర్జరీలు ఇప్పుడు శ్రీఅభయ హాస్పిటల్స్‌లో విజయవంతంగా పూర్తిచేస్తున్నాం. ప్రధానంగా కాళ్లల్లో చెడు రక్తంతో నిండిపోయి, కాళ్లు ఉబ్బిపోయి ఉంటే అలాంటి వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి కాళ్లు తీసేయాల్సి వస్తుందన్నారు. ప్రధానంగా గంటల తరబడి నిలబడి పనిచేసే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, ట్రాఫిక్ పోలీసులు, ఒబేసిటీ(ఊబకాయం)తో ఉన్నవారు, బస్ కండక్టర్లు, లాంగ్ స్టాండింగ్ ప్రొఫెషనల్స్, ఒక్కోసారి గర్భిణుల్లోనూ వెరికోజ్ వెయిన్స్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇలాంటి వారు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అందుకు గాను ఎలాంటి నొప్పి లేకుండా లేజర్‌ట్రీట్ మెంట్, లేజర్ సర్జరీతో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నాము.

- డా.మహబూబ్ బాషా,
ప్రముఖ సర్జన్

## బిర్సాముండా స్ఫూర్తితో

# ఆదివాసీలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



దుమ్ముగూడెం నవంబర్ 15 కెరటం న్యూస్

దుమ్ముగూడెం మండలం మారాయి గూడెం పంచాయతీ పరిధిలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా 147వ జయంతి సభ పీసా కమిటీ చైర్మన్ సున్నం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో పుట్టిన బిర్సా ముండా స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ వాదులను గడగడలాడించిన ఆదివాసి నాయకుడని ఆయన స్ఫూర్తి తోటి ఆదివాసి హక్కుల చట్టాల జీవోలను కాపాడడం కోసం ఐక్య. ఆదివాసీలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమి కొట్టడం కోసం విల్లు విద్య నేర్చుకుని విల్లంబు పట్టుకుని తన ఉద్యమం చేశారని అన్నారు. మొదటిసారి 1895 బ్రిటిష్ పాలకులు అరెస్టు చేయడంతో రెండు సంవత్సరాల పాటు జై లలో ఉన్నారని అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఆదివాసీల హక్కుల కోసం పోరాటం సాగించిన మహా వీరుడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూనుగు మీసాల వయసులోనే 1900 సంవత్సరం ఫిబ్రవరి మూడున బంధించి రాంచి జైలుకు తరలించి విష ప్రయోగం చేసి 1900 జూన్ 9వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వం బిర్సా ముండా ప్రాణాలు తీసిందని అన్నారు దేశం కోసం ప్రాణాలర్పించిన బిర్సా ముండా స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన గుర్తు చేశారు. ఈనాటి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెస్తున్న అటవీ సంరక్షణ నియమాల బిల్లును ఉపసంహరించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొస్తున్న అటవీ సంరక్షణ నియమాలు-2022 కోట్లాదిమంది గిరిజనులు, ఇతర పేదలను అడవుల నుండి గెంటివేసేదిగా ఉన్నదని అన్నారు. అడవులు, అడవుల్లో ఉన్న విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టేందుకే అటవీ నియమావళి అని ఆరోపించారు. అటవీ సంరక్షణ నియమాలు షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన 5,6 షెడ్యూల్లో ప్రాంతాన్ని పూర్తిగా కాలరాసే విధంగా ఉన్నదని అన్నారు. పోడు భూములకు హక్కులు కల్పించాలనీ గిరిజనులు పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నదని ఆరోపించారు. అటవీ నియమాలు అమలు జరిగితే దేశంలో 45 లక్షల పోడు దరఖాస్తులు తిరస్కరిస్కరణకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పిసా చట్టం ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ సభలకు ఉన్న అధికారాలను రద్దు చేస్తూ జిల్లా స్క్రీనింగ్ కమిటీకి కట్టబెట్టడం దుర్మార్గమని అన్నారు. ఆదివాసీలకి నష్టం చేసే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి తోపడం తిరుపతిరావు, గ్రామ పటేల్ అమ్మ కారం పిచ్చమ్మ, వార్డు మెంబర్ సోంది తాయిలమ్మ, లక్ష్మీదేవి, ధనలక్ష్మి, అరుణ, రామలక్ష్మి, ఎర్రయ్య ,మచ్చ బోజ్జి, సోంది వీరస్వామి, జగదీష్, గణేష్, సంతోష్ ,రాంబాబు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చరపిడుగులు

## క్రికెట్ అద్భుతంగా ఆడి మ్యాచ్ గెలిపించిన అన్నదమ్ములు




భద్రాచలం కెరటం న్యూస్

హైదరాబాదులో జరుగుతున్న హెచ్.సి.ఎ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 16 స్టేట్ క్రికెట్ విభాగంలో భద్రాచలం కు చెందిన అన్నదమ్ములు గురువిద్వాన్. రిషికేశ్ ప్రధాన్ ఇద్దరూ విజృంభించి మ్యాచ్ ని గెలిపించారు. మొదట టాస్ ఓడిపోయి బ్యాటింగ్ ఎంచుకొని 274 పరుగులు చేశారు. ఓపెనింగ్ గా దిగి గురువిద్వాన్ 84 బంతుల్లో 98 ( 14 ఫోర్లు ) పరుగులు చేసి హైయెస్ట్ స్కోరర్ గా నిలిచాడు., బౌలింగ్ విభాగంలో రిషికేష్ 5 ఓవర్లలో రెండు మేడిన్స్ వేసి 21 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీసుకొని టాప్ బౌలర్ గా నిలిచాడు. బ్యాటింగ్ విభాగంలో గురువిద్వాన్. బౌలింగ్ విభాగంలో రిషికేష్ ఇద్దరు అన్నదమ్ములు రాణించి మ్యాచ్ గెలిపించారు. వీరిద్దరూ భద్రాచలం కు చెందిన టి.హెచ్.ఎల్ క్రికెట్ అకాడమీ చెందిన తేజ మరియు బాబి కోచ్ లు దగ్గర తర్ఫీదు పొందుతున్నారు. ఇద్దరు అన్నదమ్ములు కి అకాడమీ తరపు నుంచి కోచ్ లు మరియు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

# గ్రామసభలు పకడ్బందీగ నిర్వహించాలి ఐటిడిఏ పిఓ






భద్రాచలం కెరటం న్యూస్

పోడు భూములకు సంబంధించి గ్రామ సభలు నిర్వహణ పారదర్శకంగా జరగాలని గ్రామసభలు జరుగు గ్రామాలలో నిర్ణయించిన తేదీలలో పూర్తిస్థాయిలో ప్రచారము చేసి అందరికీ తెలిసే విధంగా సంబంధిత తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పో ట్రూ అన్నారు. బుధవారం నాడు భద్రాచలం ఐ టి డి ఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఏజెన్సీ మండలా లో పోడుకు సంబంధించింది గ్రామ సభలు ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు రోడ్డు దరఖాస్తులపై గ్రామ సభలు నిర్వహణ గురించి దానికి సంబంధించిన సలహాలు సూచనలు నోడల్ అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపీ ఓ మరియు ఎఫ్ఆర్ఓ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ చాలా పగటిబందిగా జరగాలని ఏమాత్రం అలసత్వం జరిగిన పోడు చేసుకునే గిరిజనులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున గ్రామసభలు నిర్వహించు ఏ ఏ తేదీలలో ఏ గ్రామాలలో నిర్వహిస్తున్నారు. ఆ తేదీలకు ముందు రోజు గ్రామంలో దండోరా మరియు మైకుల ద్వారా ముమ్మర ప్రచారం నిర్వహించి ప్రజలందరికీ తెలిసే విధంగా సంబంధిత గ్రామంలోని పెద్దలు ప్రత్యేక తీసుకోవాలని గ్రామ సభకు పూర్తి కోరంతో మరియు అన్ని రికార్డులను గ్రామసభ ముందు ఉంచి గ్రామ సభ తీర్మానంతో ఎస్డిఎల్సి కి సంబంధిత ప్రతిపాదనలు పంపించాల్సి ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామ సభలు సక్రమంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ దుమ్ముగూడెం తాసిల్దార్ చంద్రమౌళి ఎంపీడీవో చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతర ప్రచార రథాన్ని ప్రారంభించిన

## చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి



మండలం దుమ్ముగూడెం గ్రామంలో అనాదిగా వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు 2023 ఫిబ్రవరి ఆరో తేదీ నుండి ప్రారంభం కానుండగా ఈ జాతర మహోత్సవములను ప్రజలకు భక్తులకు తెలియజేసేందుకు జాతర ప్రచార రథాన్ని ఏర్పాటు చేయగా ముత్యాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు అమ్మవారి ఉత్సవాలలో జరిగే కార్యక్రమాలను సాంస్కృతిక కార్యక్రమాల వివరాలను గ్రామాలలో తిరిగి ప్రజలకు భక్తులకు తెలియజేయడం జరుగుతుందని భక్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు దల్లి వేణు సిరపు వెంకటరమణ కర్రీ రవీందర్ (బుజ్జి) సాయిబాబు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. పొదెం



దుమ్ముగూడెం నవంబర్ 15 కెరటం న్యూస్

దుమ్ముగూడెం మండలంలో మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1,00,116/- రూపాయలు విలువగల చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వచ్చిన నగదు ని తగిన అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులతోపాటు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాస్ రావు, బైరెడ్డి సీతారామారావు, దేవా, సంగీతరావు, నారాయణ మూర్తి , వేమసరెడ్డి మారయ్య, కోడి చంటి, కణితి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

క్రీడా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న నూతన టెన్నిస్ కోర్టుల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 58 లక్షల వ్యయంతో 3 సింథటిక్ టెన్నిస్ కోర్టుల ఏర్పాటు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. బేస్ కోర్స్, బిటి పనులు పూర్తయినట్లు ఆయన అన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. సింథటిక్ సర్ ఫెస్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పనుల్లో వేగం పెంచాలని, క్రీడాకారులకు అందుబాటులో త్వరితగతిన వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, ఏఇ ఆదిత్యరాజ్ తదితరులు ఉన్నారు.